GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 21-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రానున్న మూడేళ్లలో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

- జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యం
- మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ
- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



8లో

# ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

7లో

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల పంపిణీ..
- రాష్ట్ర రోడ్లు,భవనాలు శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

# ఆదివాసీల ఆరాధ్య దైవం జై జంగు జై లింగు దీక్ష విరమణ

ఈరోజు నేరడిగోండ మండలం లోని యపాల్ గూడ గ్రామంలో జై జంగు జై లింగు జై పెర్సపెన్ దీక్ష విరమణ చేయడం జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం జై జంగు జై లింగు 41 రోజులపాటు దిక్ష చేపట్టి నియమనిష్టలతో ఉపవాసాలు ఉండి ఒక్కపూట మాత్రమే భోజనం చేసి జై జంగు జై లింగు దేవతలకు నియమనిష్టాలతో పూజలు చేస్తారు. తమ కుల ఆరాధ్య దైవన్ని ఎంతో నియమంగా పాటిస్తారు. ఈరోజుకి దీక్ష ముగియడంతో యాపలగూడ గ్రామంలో దీక్షని విరమణ చేశారు. ఇందులో గ్రామ పెద్దలు బండాడి భీమ్రావు,పటేల్ శ్రీడం భీమ్రావు, మండాడి కృష్ణ సర్పంచ్, పెందూరు రమేష్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కోటి మహిళలను కోటీశ్వరులుగా చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ ప్రక్రియ షురూ
- రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 23 వేల కోట్ల రుణాలు
- ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం
- మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమం
- మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్

2 లో

# కోటి మహిళలను కోటీశ్వరులుగా చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 20:** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ.. ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 157 సంఘాలకు గాను రూ. 66,93,541 వడ్డీ లేని ఋణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా రూ. 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల ఋణాలు ఇచ్చాం అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ. 66,93,541 వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం కల్పిస్తూ.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి, మహిళలకు దారి చూపిన దిశాలి అని కొనియాడారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని ఋణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, దవనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు రూ. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక మహిళకు అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా భవనం, వివిధ కమ్యూనిటీ హాల్, మైనార్టీ శ్మశానవాటిక నిర్మాణం, ఆడిటోరియం నిర్మాణం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కొరకు రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు. ఎమ్మెల్యే కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, మెప్మ పీడి హనుమంత్ రెడ్డి, పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం

- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్
- "అరైవ్అలైవ్" కార్యక్రమం లో భాగంగా ఆటో,లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల, క్రైమ్ మిర్రర్ :** రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం అనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్అలైవ్" కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఆటో,లారీ డ్రైవర్లు, వాహన యజమానులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని , ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు . ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమని తెలిపారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావాన్ని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్టీఓ గోపీనాథ్,పోలీస్ అధికారులు,డాక్టర్లు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.





# సామెల సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్ టౌన్, క్రైమ్ మిర్రర్ :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వాంకిడి మండలం లోని సామెల గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక క్యాలెండర్?ను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ క్యాలెండర్?ను ఆవిష్కరించి ప్రజా జ్యోతి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజా జ్యోతి పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పత్రిక మరింత చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా జ్యోతి పత్రిక మద్దతు అందించాలని కోరారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుపై పత్రిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్, ప్రజా జ్యోతి పాత్రికేయులు ఆర్. తిరుపతి, దుర్గం భీమ్రావు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపాలిటీలో కుక్కల బీభత్సం ఆగేనా.

**లక్షెట్టిపేట క్రైమ్ మిర్రర్ :** మున్సిపాలిటీలోని 14వ వార్డులో మంగళవారం ఉదయం కుక్కలు బీభత్సం సృష్టించాయి. వార్డులో నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు పెద్దవారిపై దాడిచేసి గాయపరిచాయి. దీంతో వారు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కుక్కల బెడదను నివారించాలని కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కుక్క కాటు వల్ల రేబిస్ ఇతర వ్యాధులు సోకుతాయానే భయందోళన ప్రజల్లో రోజూ రోజుకు పెరుగుతుంది. కోతులు అయితే ఇండ్లల్లో చేరి సామాన్లను చిందరవందర చేస్తూ ప్రజలను ముఖ్యంగా మహిళల తీవ్ర ఇబ్బందులకు గురించేస్తున్నాయి. గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. కుక్కలు, కోతులు, పందుల బెండద నుండి కాపాడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నుంచి, కోతుల నుండి ప్రజలను కాపాడాలని మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి ప్రజలు ఇబ్బందికి గురికి కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.







# సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

**నూతన సర్పంచులకు సన్మానం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన నూతన సర్పంచులకు అవగాహన సదస్సు నిర్వహించి గ్రామాల్లో పాలన విధుల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా నూతన సర్పంచులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఇంచార్జీ తహశీల్దార్ నరేష్,ఎస్సై ఇరుగు రవి కుమార్,మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం,సూపర్డెంట్ భాస్కర్,,వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**చౌటుప్పల్.జనవరి 20. క్రైమ్ మిర్రర్:**భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, రూరల్ ఆధ్వర్యంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌటుప్పల్ బస్టాండ్ దగ్గర బిజెపి శ్రేణులు జైశ్రీరామ్ నినాదంతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్. గంగిడి మనోహర్ రెడ్డి గారు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య, పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం,ఆలే చిరంజీవి, వనం ధనంజయ, పకీరు శ్రీనివాస్ రెడ్డి, బత్తుల జనార్ధన్,కడవేరు పాండు, ఉష్కాగుల నాగరాజు, జాల మల్లేశం,చేకూరి వెంకటేశం,సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్ష కార్యదర్శులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తండాలో ఎక్సైజ్ దాడులు.. అక్రమ బెల్లం రవాణా బట్టబయలు

**మోతే నుంచి బెల్లం స్మగ్లింగ్.. 150 కిలోలు స్వాధీనం**

**అక్రమ మద్యం తయారీకి బెల్లం సరఫరా? కేసు నమోదు**

**బైక్?పై బెల్లం తరలింపు.. లక్ష రూపాయల విలువైన సరుకు పట్టివేత**



**క్రైమ్ మిర్రర్, ఖమ్మం ప్రతినిధి :** కుసుమంచి మండలం మంగళి తండాలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఈరోజు రూట్ వాచ్ నిర్వహించి అక్రమ బెల్లం రవాణా కేసును గుర్తించారు. మోతే (సూర్యాపేట జిల్లా) నుంచి బెల్లం రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తనిఖీలు చేపట్టగా, అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని పట్టుకున్నారు. ఈ ఘటనలో మంగళి తండా నివాసి గుగులోత్ శివను బెల్లం రవాణాదారుడిగా గుర్తించి అరెస్టు చేశారు. మరోవైపు బెల్లం అమ్మకందారుడిగా వ్యవహరించిన సూర్యాపేట జిల్లా మోతే నివాసి శ్రీరంగం వెంకటరమణ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతని కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. తనిఖీల్లో మొత్తం 150 కిలోల నల్ల బెల్లం, 5 కిలోల పటిక, ఒక బైక్, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకుల మొత్తం విలువ సుమారు లక్ష రూపాయలుగా అధికారులు అంచనా వేశారు. అక్రమ మద్యం తయారీలో నల్ల బెల్లం వినియోగించే అవకాశముండటంతో ఈ కేసును సీరియస్?గా తీసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్, ఎస్సై లతతో పాటు సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లాలు, హరీష్, సునీత, వినీత్ పాల్గొన్నారు. కేసు నమోదు చేసి అక్రమ బెల్లం రవాణా వెనుక ఉన్న నెట్?వర్క్?పై లోతైన విచారణ కొనసాగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో భూదాన్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**సి.సి.ఎల్. ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్**



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫిరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా నుండి 70 గ్రామాలను ఎంపిక చేసి అందులో ఎంజాయ్మెంట్ సర్వే చేయాల్సి ఉందని, అంతకంటే ముందుగా అసలు మ్యాపింగ్ లేని రాష్ట్రంలోని 373 గ్రామాల్లో ముందుగా సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఖచ్చితత్వం తో కూడిన సర్వే చేసేందుకు ఇప్పటికే కొన్ని రోవర్ పరికరాలను జిల్లాలకు కేటాయించడం జరిగిందని వాటిపై సర్వేయర్లకు పూర్తి శిక్షణ ఇవ్వాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 రోవర్స్ యంత్రాలను పంపడం జరిగిందనీ వాటిపై సర్వేయర్లకు శిక్షణ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. మ్యాపింగ్ లేని 373 గ్రామాల జాబితాలో వనపర్తి జిల్లా లేనందున పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టే 70 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ వచ్చినపుడు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి: సీఐ జీ.మన్మధ కుమార్



**చౌటుప్పల్.జనవరి 20. మిర్రర్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ జీ.మన్మధ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ జి.మన్మధ కుమార్ వాహనదారులకు పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్.జనవరి 20. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బు బిక్షపతి వారం రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చౌట శివకుమార్ గౌడ్ మంగళవారం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన వంతు సహాయంగా వారి కుటుంబానికి 20వేలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌట వేణు గోపాల్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ గౌడ్, బిజెపి గ్రామశాఖ 5వ బూతు అధ్యక్షుడు చౌట సంపత్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్, గణేష్ ,నిమ్మల వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్ , సాయి,వికాస్,జంగయ్య వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ

మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు



**చౌటుప్పల్. జనవరి 20. క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోనీ రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమమును నేడు బాలాజీ ఫంక్షన్ హాల్ దామెర గుడిమల్కాపూర్ నందు ఉదయం 10:30 నిమిషాలకి జరుపబడుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నందువల్ల రైతులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు.

# డీఈవో గారు మా తెలుగు ఉపాధ్యాయుని మాకే పంపండి

పలివెల పాఠశాల విద్యార్థుల మొర




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల లో గత సంవత్సరం నవంబర్ లో జరిగిన సంఘటనలో తెలుగు ఉపాధ్యాయులు గేర నరసింహ సస్పెండ్ అయిన నాటినుండి ఇప్పటివరకు పాఠశాలలోని తెలుగు బోధన కుంటుపడిందనీ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజు గౌడ్ అన్నారు..జనవరి 5వ తేదీన గ్రీవెన్స్ డే లో జిల్లా విద్యాశాఖ అధికారినీ గతంలో పనిచేసిన గేర నరసింహ తెలుగు ఉపాధ్యాయుడిని మా పాఠశాలలోనే నియమించాలని కోరారు.తెలుగు ఉపాధ్యాయుని నియమించబడనందున విద్యార్థులు నష్టపోతున్నారని గ్రామ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గోస్కొండ రాధ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పూల వెంకటేశం, విద్యార్థుల తల్లిదండ్రులు బొజ్జ వెంకన్న, పంతంగి వెంకన్న, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గేర నరసింహ తెలుగు ఉపాధ్యాయుని తిరిగి మా పాఠశాలకే పంపించాలని గతంలో జరిగిన సంఘటనలో మా గ్రామస్తులకు గాని, విద్యార్థి తల్లిదండ్రులకు గాని,ఎలాంటి సంబంధం లేదని, ఉపాధ్యాయుని పని విధానంలో గాని అతని ప్రవర్తనలో గాని మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు కావున పిల్లల యొక్క శ్రేయస్సు దృష్ట్యా పదవ తరగతి విద్యార్థుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఆ ఉపాధ్యాయుని పాఠశాలలోనే కొనసాగేటట్లు చూడగలరని డిఈఓ ను విద్యార్థులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ అనురాగిణి రెడ్డి, సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు తో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లోరికార్డులను పరిశీలించి సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, మంజులాదేవి, డెంటల్ వైద్యాధికారి జయశ్రీ, విజయలక్ష్మి టీబీ సూపర్వైజర్ మహేశ్వరి, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు సి హెచ్ సి లో నమోదైన విషజ్వరాల కేసులు, అందించిన చికిత్స గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఓ.పి, ఐ.పి, గర్భిణి స్త్రీలకు సంబంధించిన రికార్డులు, కుక్క, పాము, కోతి కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రామాకేర్, గర్భిణీల డెలివరీకి, ఎమ్.సి.హెచ్, ప్రమాదాలకు గురైనవారికి చికిత్సలపై గర్భిణీలకుఅందించే చికిత్స గురించి ఆరా తీశారు. అనంతరం సిహెచ్ సి నూతన భవన నిర్మాణ పనులపై ఆరాతీసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగితెలుసుకుని పాము కాటు, కుక్క కాటు, కోతి కాటు కు అందుబాటులో ఉన్న మందులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు ప్రభలకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్సీలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిని సందర్శించిన సమయంలో వారి వెంట డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమునబేగం, వైద్యులు మంజులాదేవి, డెంటల్ వైద్యాధికారి జయ శ్రీ, హెడ్ నర్స్ ఏసుమణి, నర్సింగ్ ఆఫీసర్లు సునీత ఎక్సిబా సాయి లక్ష్మి మధు సంపూర్ణ హెచ్ ఈ ఓ తిరుపతి రెడ్డి ఫార్మాసిస్ట్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, వైద్య సిబ్బంది మునీర, గోపాల్ రెడ్డి, హనుమంతు, గుజ్జరి శ్రీను, సురేష్, ఆనంద్, సలీమా తదితరులు ఉన్నారు.

# రహదారి భద్రతే జీవితానికి రక్షణ

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆరచవతీతీచండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, పోలీసు వైద్య, ఆరోగ్య, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితోపాటు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని, రహదారులు నిర్మాణాలు, మరమ్మతు చేపట్టే సందర్భంలో స్టాండర్డ్ ఆపరేషన్స్, ప్రొసీజర్కు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించి అట్టి ప్రాంతాలను జాతీయ రహదారుల విభాగం అధికారులతో పాటు, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సందర్శించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పెబ్బేరు హైవే పైన మోడల్ స్కూల్ వద్ద, రంగాపురం గ్రామం వద్ద అధిక ప్రమాదాలకు ఆస్కారం ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు కొత్తకోట హైవే పైన ముమ్మాళ్లపల్లె, అమడబాకుల, పాలెం స్టేజీల వద్ద రోడ్ క్రాసింగ్ ప్రమాదకరంగా ఉందని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా హైమాస్ట్ లైటింగ్, రాంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్స్ లైట్స్, సైన్ బోర్డ్స్, వేసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో అండర్పాస్ నిర్మాణం చేపట్టడానికి గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రమాదకర ప్రాంతాలను పోలీసులు అధికారులతో కలిసి సంయుక్తంగా విజిట్ చేసి ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లే వ్యవస్థపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రమాద ప్రాంతానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు లో కూడా ఏవైనా ఆసుపత్రులు అందుబాటులో ఉండేలా పరిశీలించాలని డిఎంహెచచవతీతీచ కు సూచించారు. అత్యవసర పరిస్థితిలో వనపర్తి తీసుకురావడానికి సమయం పడుతుంది కాబట్టి ప్రాణాలను కాపాడేందుకు దగ్గర్లోని ఆసుపత్రుల్లో గల అవకాశాలను పరిశీలించాలన్నారు. వనపర్తి పట్టణంలో ప్రధానంగా ఇబ్బందిగా ఉన్న కూడళ్ళలో రోడ్లపై వేగాన్ని కట్టడి చేసేందుకు రాంబల్ స్ట్రిప్స్ వేయడంతోపాటు ప్రమాదాలను నివారించడానికి మిర్రర్స్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజపేట గ్రామంలో పాఠశాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆత్మకూరులో చెరువు కట్టపై లైటింగ్ తో పాటు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. మదనాపురం బ్రిడ్జి అప్రోచ్ పనులు పూర్తి చేసి బ్రిడ్జిని వినియోగంలోకి తేవాలన్నారు.జిల్లాలో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతు చేపట్టాలన్నారు.

**ట్రాఫిక్ రూల్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

జిల్లాలో రవాణా, పోలీసు శాఖ అధికారులు ట్రాఫిక్ రూల్స్ అమలుపై పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని కాబట్టి తప్పకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్మెట్ ధరించని పక్షంలో జరిమాణాలు విధించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ అధికారి దేశ్యా నాయక్, డి సీ ఆర్ బీ డిఎస్పీ బాలాజీ నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభించిన సర్పంచ్ కాసా నరేందర్ యాదవ్


**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** మండల పరిధిలోని లింగంపల్లి ఎక్స్ రోడ్ నుండి ఆలుగునూరు మీదుగా పెదనెమిల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టే తారు రోడ్డు పనులను అలుగునూరు గ్రామ సర్పంచ్ కాసా నరేందర్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల చిరకాల వాంఛ నేరవేరటం సంతోషకరమని అన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధుల నుండి 3.18 కోట్ల వ్యయంతో తారు రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను సర్పంచిగా గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణం ప్రభుత్వ అధికారులచే చేపిస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణ్ గ్రామ ఉపసర్పంచ్ గోరంట్ల వెంకన్న వార్డు మెంబర్ బొమ్మకంటి వెంకటరత్నం, పొడేటి సతీష్, బీఆరచవతీతీచస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటికాల ప్రసాద్,ఉపాధ్యక్షుడు దుండిగల బద్రి,ఇటికాల సతీష్,బంటు యాదగిరి,పొడెటి ప్రసాద్,గునగంటి సంజీవ,వనం నాగరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచులు మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్ష ఉపాధ్యక్ష తదితర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి ( నంచర్ల ), ఉపాధ్యక్షులుగా కాకర్ల సతీష్( దోమలకుంట ), అజ్మీర రజిత కుమార్ నాయక్ ( ఏడు మోటలపల్లి), ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రదీప్ ( పెగడపల్లి ), సంయుక్త కార్యదర్శిగా తౌటు శేఖర్ ( నందగిరి), కోశాధికారిగా ఎలగందుల విష్ణు( నా మాపూర్ ), అధికార ప్రతినిధిగా ఎద్దు కృష్ణ ( రామ్ భద్రుని పల్లె ), సలహాదారుగా ఏగుర్ల మహేందర్ ( రాజారాం పల్లి ), కార్యవర్గ సభ్యులుగా పెంటల తిరుపతి( మద్దులపల్లి ), ఎట్టం అశోక్( ఎల్లాపూర్), బాదినేని మధూకర్( రాముల పల్లె ),అడప లక్ష్మీనారాయణ( శాలపల్లి), నెరుమట్ల రాజశేఖర్ ( నరసింహుని పేట )లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో జలెందర్ రెడ్డి





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలెందర్ రెడ్డి,ఏపీఓ పరశురాములు,గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి దుప్పెల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణంలో తప్పనిసరిగా నాణ్యమైన సామగ్రి ఉపయోగించాలని, వారానికొకసారి పురోగతి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల ప్రకారం తక్కువ ధరకి ఇసుక మరియు ఇతర సామగ్రి ఏమాత్రం నాణ్యత తగ్గకుండా ఉండాలని తెలిపారు, మరియు మేస్త్రీ నిర్మాణ ఖర్చులు చెల్లించాలని లబ్ధిదారులకు తెలియజేయడమైనది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఏవైనా అక్రమాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు వాటి పురోగతిని పరిశీలించి,పనుల నాణ్యతను కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అలాగే హరిత హారం కార్యక్రమం గురించి మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు వృక్షారోపణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిత్తాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు,హాజరు వివరాలను పరిశీలించడంతో పాటు,నిల్వ గదుల్లో ఉంచిన సరుకుల నాణ్యత మరియు స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహారం నాణ్యత,రోజువారీగా అందిస్తున్న వంటకాల వివరాలను విద్యార్థుల నుంచితెలుసుకున్నారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా 2026 లో నిర్వహించనున్న రెండో ఎడిషన్ ముఖ్యమంత్రి కప్ కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ,విద్యార్థులు ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

**ఎస్పీ రోహిత్ రాజు.**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 20:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అర్రైవ్ అలైవ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని కే ఎల్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడియోలు, ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్?ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

### గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే...

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, కళాశాల చైర్మన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థ్ రెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ.
- పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్.

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 20:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 23, 24, 25 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరగనున్న 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవనీ, సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావట్లేదని, ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కోసం ఒక్కో విద్యార్థి పై వెచ్చించే డైట్ చార్జీలు సరిపోవట్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విచారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎంఈఓ, డీఈవో, డిప్యూటీ డిఇఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర




ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలని కోరారు. 23వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నట్లు, పలు తీర్మానాలు చేసి ఆయా సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. 23వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందనీ విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు జార్జి, ప్రవీణ్, సందీప్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి





- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల పంపిణీ..
- రాష్ట్ర రోడ్లు,భవనాలు శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదగిరిగుట్ట, జనవరి 20. (క్రైమ్ మిర్రర్ ):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా... మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు.ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట టౌన్ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయ తో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదారి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు , రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.త్వరలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు, శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని సర్పంచులు నర్సింహా రెడ్డి,కొండల్ యాదవ్,మాజీ ఎంపీటీసీ పరమేష్ చారి అన్నారు.మంగళవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో రమేష్, సుధాకర్ లకు చెందిన నూతన కిరాణ జనరల్ స్టోర్ ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రైవేట్? రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి.

- నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 20:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేయాలనీ ఆశించే కార్పొరేట్ ఆశావాహుల నుండి అప్లికేషన్ లు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం మనందరం కదం తొక్కుదాం అని కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన పథకాలు అమలు చేస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని తెలియజేశారు.

# రానున్న మూడేళ్లలో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

- పేదల జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యం
- మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ
- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** మహిళల జీవితాలలో ప్రత్యేకించి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాల పంపిణీ ఇస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం అయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ ఆవరణలో నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలోని 404 స్వయం సహాయక మహిళా సంఘాలకు 52, 07,399 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అంతేకాక ఇందిరా మహిళా శక్తి పథకం కింద 5498 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తాను ప్రజా జీవితంలో తపస్సులా ముందుకెళు న్నానని పేదల జీవితాలు బాగుపడేలా చేయడమే తన ధ్యేయమని అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వడ్డీ లేని రుణాల పంపిణీ తో పాటు 5498 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల, కోదాడ మీదుగా ఖమ్మం జాతీయ రహదారి వరకు రహదారిని వేయించింది గతంలో తానేనని గుర్తు చేశారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు హుజూర్నగర్ లో 7.50 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాలను, 4.50 కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2.5 కోట్లతో సిటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తే 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకొని 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డు



బియ్యాన్ని ఇచ్చేదని అలాంటిది మేము అధికారంలోకి వచ్చాక సన్న బియ్యం ఇస్తున్నామని అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల పెద్ద భరోసా అని అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లించి వారికి పెద్ద ఎత్తున తోడ్పాటు అందిస్తున్నదన్నారు.

**నేరేడుచర్ల మున్సిపాలిటీలో**

52,07,399 రూపాయల వడ్డీ లేని రుణంతోపాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ చీరలను జాగ్రత్తగా అర్హులైన ప్రతి ఒక్కరికి బాధ్యతగా పంపిణీ చేసి ప్రతి చీరకు రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలకు ఆదర్శం ప్రొపెసర్, జయశంకర్- - పంతంగి రజిని నాగవాచారి

- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విశ్వకర్మలకు చోటు కల్పించాలి

**చిట్యాల, జనవరి 20(క్రైమ్ మిర్రర్):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విశ్వకర్మలకు చోటు కల్పించాలని చిట్యాల మండలం సుంకెనపల్లి వార్డు మెంబర్ పంతంగి రజిని నాగవాచారి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పట్టణీకరణ, యంత్రీకీకరణ లో నిరాదరణకు గురవుతూ, అధికంగా నష్టపోతున్న విశ్వకర్మ చేతివృత్తి పనివారలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలో విఫలం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో, జయశంకర్, మలి దశ తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతా చారి సూర్తితో విశ్వకర్మలు తెలంగాణ అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మలకు 50 ఏళ్ల నిండిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. వడ్రంగి పని చేసుకునే విశ్వకర్మలకు, చేతి వృత్తుల వారికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. విశ్వకర్మలు ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన తెలిపారు. వృత్తి పనిచేసుకునే విశ్వకర్మలకు ప్రభుత్వం సబ్సిడీతో పనిముట్ల లను అందించాలని ఆయన కోరారు.



## మహిళలకు అండ ఐద్వా జెండా

**భువనగిరి, జనవరి 20(క్రైమ్ మిర్రర్):** మహిళల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మహిళలకు అండగా ఉంటూ ముందుండి



పోరాడుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అని మండల అధ్యక్ష, కార్యదర్శులు రాసాల నిర్మల, కొండమడుగు నాగమణి తెలియజేసినారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా హైదరాబాదులో జరుగుతున్న బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ నాటు వేస్తున్న వ్యవసాయ కూలీ మహిళల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల, నాగమణి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కోసం, విద్య కూడా మహిళలకు అందించాలని, బాల్య వివాహాలు నిషేధించాలని, పురుషులతో పాటు స్త్రీలకు ఆస్తి హక్కు ఉండాలని, వరకట్నం వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, గృహహింస నిరోధక చట్టం ఉండాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, మహిళా కమిషన్లు ఏర్పాటు చేయాలని పోరాడి విజయము సాధించింది ఐద్వా అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు అనంపట్ల బాలమణి, గ్రామానికి సంబంధించిన మహిళలు రాసాల ధనమ్మ, రాసాల మమత, కోయగూరి హంసమ్మ, చిక్కుల పుష్పమ్మ, చిక్కుల భారతమ్మ, కావిడి లక్ష్మి, కావిడి భారతమ్మ, గంగ బోయిన భాగ్యమ్మ, మచ్చ ఈశ్వరమ్మ, బోదాసు సత్తమ్మ, ఎనబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేనిమర్యాదపూర్వకంగా కలిసిన తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు. తుర్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు గ్రామంలోని చర్చి నుండి సబ్ స్టేషన్ వరకు డబల్ రోడ్డువేయించాలి అని, తిమ్మాపురం తుర్కపల్లి అప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్యన ఉన్నటువంటి బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఆత్మకూరు నుండి అప్పారెడ్డిపల్లి స్టేజి వరకు నూతన బీడీ రోడ్డును వేయించాలి అని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. అలాగే ఆత్మకూర్ నుండి అప్పారెడ్డిపల్లి స్టేజి వరకు నూతన బస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ మాజీ పాల సంఘం చైర్మన్ ఉప్పుల సత్తయ్య, పల్సం బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ బట్టు స్వామి, శ్యామల గంగయ్య బట్టు లక్ష్మయ్య మాజీ సర్పంచ్ బట్టు ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు పునాదులు

- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**యాదగిరిగుట్ట, జనవరి 20. క్రైమ్ మిర్రర్ :** అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు పునాదిగా నిలుస్తాయని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో సైదాపురం 1, సైదాపురం 2 అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎస్డిఎఫ్, డీయంఫ్ నిధులతో ఒక్కొక్క కేంద్రానికి 15 లక్షల చొప్పున భవనాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ నూతన భవనాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్దే లక్ష్యంగా భవనాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన నూతన భవనంలో మంత్రి చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

